**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 25 డిసెంబర్, 2021**

## చెరకు రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి

చెరుకు రైతులకు పరిశ్రమల యాజమాన్యాలు చెల్లించవలసిన 120 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్ర ప్రదేశ్ కమిటి డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో 8 చక్కెర పరిశ్రమల పరిధిలో 3 సంవత్సరాల నుండి 120 కోట్ల రూపాయిల బకాయిలు చెరుకు రైతులకు చెల్లించాల్సి ఉంది. తమ పంటకు రావలసిన డబ్బు రాకపోవడం వలన సాగు కష్టంగా ఉందని రైతులు మొరపెట్టుకున్నా యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. గతంలో 5 లక్షల ఎకరాల్లో ఉన్న చెరుకు సాగు నేడు 1.20 లక్షల ఎకరాలకు పడిపోయింది. 29 పరిశ్రమలు కాస్తా 5 పరిశ్రమలకు తగ్గిపోయాయి. మూతపడిన పరిశ్రమల్లో కార్మికులకు బకాయిలు చెల్లించలేదు. అనేక మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు.

దేశంలోని ఇతర రాష్ట్రాల్లో చెరుకుకు సలహా ధర ఉంది. మన రాష్ట్రంలో మాత్రం ప్రభుత్వం దానిని 2002లో రద్దుచేసింది. దీని వల్ల రైతులు ఒక టన్ను చెరుకుకు రు.600/-లు నష్టపోతున్నారు. మూతపడిన పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తెరిపిస్తే కార్మికులకు ఉపాధి దొరుకుతుంది. రైతుల పంటకు గిరాకీ వస్తుంది. కానీ ప్రభుత్వం ఈ చర్యలేవీ తీసుకోకపోగా బకాయిలు చెల్లించమని అడిగినందుకు బొబ్బిలిలో రైతులపై లాఠీచార్జి చేసి మహిళలతో సహా 85 మందిపై కేసులు పెట్టి అరెస్టు చేశారు. తిరుపతిలో యజమాని ఇంటి వద్ద నిరవధిక ధర్నా చేస్తున్నారు. విశాఖ జిల్లా తాండవలో రైతుల ఆందోళన సందర్భంగా పోలీసుల తోపులాటలో ఒక రైతు మరణించారు. పరిహారం ప్రకటించలేదు. రైతులకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాలకు కొమ్ముకాయడం సరైంది కాదు. రైతులకు, కార్మికులకు వెంటనే బకాయిలు చెల్లించేలా పరిశ్రమల యాజమాన్యాలపై ఒత్తిడి చేయాలి. సలహాధరను పునరుద్ధరించాలి. రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి. ఉపాధి కోల్పోయిన కార్మికులకు ఉపాధి లభించేలా పరిశ్రమలను తెరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

అభివందనములతో...

**(వెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి